మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

నేడు కలెక్టరేట్ ఎదుట యుఎస్‌పిసి నిరసన

కొల్చారం, మార్చి 23 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరుకు ఈ నెల 24వ తేదీన మధ్యాహ్నం 2 గటలకు యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శనను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని యుఎస్‌పీసీ మెదక్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్‌రావు, పద్మారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఒకటో తేదీన జీతాలు చెల్లించని కారణంగా ఉపాధ్యాయులు, ఉద్యోగుల చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. నెల వారీ బ్యాంక్ కిస్తీలు సరైన సమయంలో చెల్లించకపోవడంతో వారికి అనేక అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భవిష్య నిధికి సంబంధించి అడ్వాన్సులు, పాక్షిక ఉపసంహరణలు జిల్లాలో నవంబర్ 2021 నుండి చెల్లించకుండా నిలిచిపోయాయని, ఉద్యోగుల భీమా సొమ్ములు చెల్లింపులు జరగడంలేదని, మెడికల్ బిల్లులు చెల్లించకుండా దాదాపు సంవత్సర కాలం అయిందన్నారు. గతంలోనే ప్రభుత్వానికి అనేక పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చలనం లేదని, అందుకు ఉద్యమానికి సిద్ధమైనట్లు వారు తెలిపారు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెలుగులు నింపిన ప్రభుత్వం

-మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త): గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణం కానున్న కూరగాయల మార్కెట్‌ను, రూ.50 లక్షలతో ఐస్ మేకింగ్ యూనిట్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకటనర్సింహ్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, నిజాముద్దీన్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, నాంపల్లి, నర్సింలు, రామాగౌడ్, సిద్దోళ్ల బాలయ్య, వడ్ల నరేష్, రాములుగౌడ్, సత్యాగౌడ్, ధర్మారెడ్డి, సంపత్‌రెడ్డి, మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

31లోగా రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 23 ప్రభాతవార్త:

ఈనెల 31వ తేదీలోగా రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శరత్ బ్యాంకర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు శాఖల వారీగా లక్ష్యాల పురోగతి, పెండింగ్ యూనిట్లు గ్రౌండింగ్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న యూనిట్లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా రుణ లక్ష్యాలు సాధించాలని కోరారు. లక్ష్యాన్ని మించి పంట రుణాలు, స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రుణాలు అందించినందుకు బ్యాంకర్లను, సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిద బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు..

టిఎస్ఆర్‌టిసి ద్వారా భద్రాచలం సీతారాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను అందిస్తున్నట్లు జిల్లాకలెక్టర్ ఎ.శరత్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎ.శరత్ టిఎస్ఆర్టిసి ద్వారా భద్రాచల సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం బుక్ చేశారు.116రుపాలతో బుక్ చేసుకుంటే ఇంటి వద్దకే తెచ్చి అందజేస్తారని తెలిపారు.కార్యక్రమంలో డిపో అధికారులు పాల్గోన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు..

గురువారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.16481 మంది విద్యార్థులకు గాను,15935 మంది విద్యార్థులు హాజరయ్యారని 546 మంది గైరాజరైనట్లు తెలిపారు.

సిఎం కెసిఆర్ సారధ్యంలోనే పల్లెలు, పట్టణాలు పురోగతి

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

అహ్మదీపూర్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న కేంద్ర మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి దీన్‌దయాల్ పంచాయతీ పురస్కార్ అవార్డులలో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని 16 గ్రామాలకు దీన్‌దయాల్ పంచాయతీ పురస్కార్ అవార్డులు రావడంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లను, కార్యదర్శులను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ మన సంస్కృతి, సాంప్రదాయాలకు సొంత గ్రామాలపై మమకారానికి, గ్రామాలను, పట్టణాలను పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా అభివృద్ధి చేశారని, దీనికి నిదర్శనం దీన్ దయాల్ అవార్డులు రావడమే అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణాగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

దేశ సుభిక్షానికి తెలంగాణ ఆదర్శం

చాట్లపల్లి సర్పంచ్‌కు అవార్డు అందజేసి సన్మానించిన దృశ్యం

జగదేవ్‌పూర్, మార్చి 23 (ప్రభాతవార్త): భారతదేశం సుభిక్షంగా ఉంది అని చెప్పుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్‌లోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఎంపిపి బాలేషంగౌడ్ అధ్యక్ష తన ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ సతత్ పురస్కార అవార్డులను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో మండలంలోని చాట్లపల్లి, ఇటిక్యాల, పీర్లపల్లి, ధర్మారం, అనంతసాగర్, చిన్నకిష్టాపూర్, రాయవరం, దౌలాపూర్, తిమ్మాపూర్, వెంకటాపూర్‌పిటి, బస్వాపూర్, జగదేవ్‌పూర్, రాంచంద్రాపూర్, కొండాపూర్, లింగారెడ్డిపల్లి, మాందాపూర్ గ్రామ పంచాయతీలకు వివిధ రకాల పురస్కార అవార్డులు అందజేశారు. చాట్లపల్లి గ్రామానికి ఆరోగ్య మహిళా స్నేహపూర్వక అవార్డు దక్కడంతో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్యదర్గయ్యలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జగదేవ్‌పూర్ ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కావ్యదర్గయ్య, జిల్లా ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు చంద్రశేఖర్, కనకయ్య, లావణ్యమల్లేశం, భిక్షపతి, యాదవరెడ్డి పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన

పటాన్‌చెరు, మార్చి23 ప్రభాతవార్త:

జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామ పంచాయితీ పరిధిలో పరిశ్రమల సహకారంతో నూతన గ్రామ పంచాయితీ భవనానికి శంకుసాపన సీఎస్ఆర్ నిధులతో 80 లక్షలు. హెటిరో పరిశ్రమ సహకారంతో 21 లక్షల వ్యయంతో నూతన అంబులెన్స్‌ను అందజేసిన న్యూలాండ్ పరిశ్రమ యాజమాన్యం. అనంతరం ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్, గ్రామ సర్పంచి పుల్లగిట్ట ప్రకాష్‌చారి, ఇండస్ట్రీ అసోసియేషన్ చైర్మన్ మూర్తి. ఈ కార్యక్రమంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధి హెచ్ఆర్. రవి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు, పరిశ్రమ ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలి

ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

అసుపత్రికి వచ్చేరోగులతో అప్యాయంగా మాట్లాడి ప్రభుత్వ అసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు వివరించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సర్వజన ప్రభుత్వ అసుపత్రిలో గురువారం ఈసీఐఎల్ సహకారంతో రూ.70 లక్షల విలువై లాప్రోస్కోపి, వ్యాక్యుమ్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈసీఐఎల్ ప్రతినిధి బృందంతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 99.9 శాతం ఇన్సిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్నాయని వాటిలో 66 శాతం ఇన్సిట్యూషనల్ డెలివరీలు ప్రభుత్వ దవాఖానలో జరిగితే 33.9 శాతం ప్రైవేటు అసుపత్రిలో జరుగుతున్నాయన్నారు. ప్రైవేటు అసుపత్రుల్లో సెక్షన్లు ఎక్కువగా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై జిల్లా కలెక్టర్, వైద్య బృందం తనిఖీలు చేపట్టాలని అదేశించారు. అసుపత్రిలో డెలివరీలు సంఖ్య మరింత పెంచాలన్నారు. సర్జరీలు చేసిన తర్వాత ఇన్ ఫెక్షన్ అనే మాట ఉండొద్దన్నారు.

మత సామరస్యానికి ప్రతీక సిద్దిపేట

పండులు సామరస్యంగా చేసుకుందాం

మత సామరస్యానికి ప్రతీక సిద్దిపేట నిలిచిందని.. ఈపండు పవిత్ర రంజాన్, శ్రీరామ నవమి పండుగలు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా సామరస్యంగా జరుపుకునేందుకు సహకరించాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ శ్వేత, సిద్దిపేట తంజీమ్ అధ్యక్షులు జావేద్‌లతో కలిసి పండుగలు, మహనీయులు జయంతి, వర్ధంతి వేడుకలపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రంజాన్ పవిత్ర మాసం నేపథ్యంలో సకల వసతులు కల్పించాలన్నారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షల నేపథ్యంలో జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాలలో కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను అదేశించారు. జిల్లాలోని ప్రముఖ అలయాలలో శ్రీరామ నవమి ఈనెల 30న ఘనంగా అధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించాలన్నారు. ఏప్రిల్ నెలలో మహనీయుల మాసం 5న డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి,11న జ్యోతిరావు పూలే జయంతి, 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు. మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. అయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు సాయిరాం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

పైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పైలేరియా వ్యాధిగ్రస్తులకు పైలేరియా కిట్లను అందజేసి మాట్లాడారు. జిల్లాలో 8,120 మంది పైలేరియా వ్యాధిగ్రస్తులకు రూ.40 లక్షలతో రాష్ట్రంలోనే తొలిసారిగా కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో పైలేరియా వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. దుబ్బాక, పుల్లూరు, గజ్వేల్, హుస్నాబాద్‌లో పైలేరియా నివారణ కోసం ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పైలేరియా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగుశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

60 ఏళ్లలో జరగని అభివృద్ధి.. 8 ఏళ్లలో చేసి చూపించాం

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

60 యేండ్లలో జరగని అభివృద్ధి తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 8 యేండ్లలో జరిగిందని..తిరిగి కాంగ్రెస్, బిజెపి చేతిలో పేడితే మళ్లి మొదటికి వస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో గురువారం ఏర్పాటు చేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ నియోజకవర్గ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బిజెపి నాయకులు ఢిల్లీలో అవార్డులు ఇచ్చి గల్లీలో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కరువు అనే పదాన్ని డిక్షనరీ నుంచి తొలిగించమన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అవార్డుల పంట పడుతుందని అవార్డులు లేని గ్రామాలు, పట్టణాలు లేవన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలు మనవైపు చూస్తున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా సిఎం కెసిఆర్ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాకు సిఎం కెసిఆర్ ప్రతి నెల రూ.15 వందల కోట్లు వెచ్చిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా లేదన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధు తదితర పథకాలు అమలు చేస్తున్నారని మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేని మహారాష్ట్రకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రశ్నించారని గుర్తు చేశారు. యాసంగిలో సైతం కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయదని సిఎం కెసిఆర్ యాసంగి వడ్లను కొనుగోలు చేసి తీరుతారని తెలిపారు. రాష్ట్రంలో భూమిక బరువయ్యే పంట పడుతుందని గొప్ప మార్పును సాధించామన్నారు. పక్కా రాష్ట్రాలలో వడ్లకు మద్దతు ధర లభించకపోవడంతో మన రాష్ట్రానికి తీసుకవస్తున్నారని తెలిపారు. ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ నుంచి ఎక్కువ మొత్తంలో వడ్లు వస్తున్నాయన్నారు. పక్కా రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక తదితర రాష్ట్రాల రైతులు సిఎం కెసిఆర్ రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అవార్డుల కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు గ్రామాల మధ్య పోటీ తత్వాన్ని కలిగిస్తాయన్నారు. అవార్డులతో సర్పంచ్‌లకు గుర్తింపు అధారణ లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో 85 గ్రామాలకు గానూ 60 గ్రామాలకు అవార్డులు వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డులలో దేశంలో 10 అవార్డులకు గానూ 7 అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులకు మంత్రి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్, డీఆర్‌డిఓ గోపాల్‌రావు, సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలోని కొండా భూదేవి ఫంక్షన్ హాల్‌లో జీవో 58,59 కింద లబ్దిదారులకు భూయాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు.

భావితరాలకు ఆదర్శం భగత్‌సింగ్ : వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, మార్చి 23 (ప్రభాతవార్త): నేటి యువతరం భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి భగత్‌సింగ్ అని, గురుదేవ్, సుఖ్‌దేవ్‌ల అమరత్వం భారతదేశం గుండెల్లో నిలిచిపోయిందని, విప్లవకారుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావని వారి త్యాగాలు నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. చిన్న వయస్సులోనే ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, ఎంపిటిసి మంజులమహేందర్‌రెడ్డి, రైతుబందు మండల అధ్యక్షుడు బట్టు సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, బిఆర్ఎస్ నాయకులు దయానందరెడ్డి, వెంకట్‌గౌడ్, భిక్షపతి, ఐలయ్య, గ్రామ నాయకులు నర్సింహ్మారెడ్డి, లింగం, మ్యాకల భిక్షపతి, శ్రీరాంరెడ్డి, ప్రవీణ్, కృష్ణమూర్తి, కనకయ్య, పర్శరాం, ఆంజనేయులు, సత్తయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

ఇండ్లపై ప్రమాదకరంగా కరెంటు తీగలు

అధికారులకు తెలిపినా ఫలితం శూన్యం

నంగునూర్, మార్చి 23, ప్రభాతవార్త:

ఇండ్లపై ప్రమాదకరంగా కరెంటు తీగలు..వ్యవసాయ బావుల వద్ద కరెంటు తీగలు వేలాడుతున్నాయని పలు మార్లు అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమని విద్యుత్ ఎఈని ప్రజాప్రతినిధులు నిలదీశారు. గురువారం నంగునూర్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి జాప అరుణదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిబ్బందిలో సమన్వయం లేక కరెంటు సరఫరాలో అంతరాం కలుగుతుందన్నారు. సబ్ స్టేషన్‌లో అపరేటర్ నుంచి జెఎల్ఎం వరకు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని సర్పంచ్‌లు నిలదీశారు. ప్రజల, ప్రభుత్వ మెప్పు కోసం చేసిన అభివృద్ధి పనులకు నెలలు తరబడి బిల్లులు రాక అప్పుల్లో కూరుకుపోతున్నామని మండల ప్రజాప్రతినిధులు అవేదన వ్యక్తం చేశారు. క్రీడ ప్రాంగణం ఏర్పాటు చేసి నెలలు కావస్తున్న ఇప్పటి వరకు బిల్లులు రావడం లేదని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సమావేశం దృష్టికి తీసుకవచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టుల భర్తీ లేక గ్రామ పంచాయతీ సిబ్బందితో పనులు చేపిస్తున్నామన్నారు. ఇది రాష్ట్ర వ్యాప్త సమస్య అని ఎంఈఒ సమాధానం ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకం సరుకులను అంటగడుతున్నారని సభ్యులు సూపర్‌వైజర్‌ను ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలలో ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి జమ చేస్తే అ డబ్బులు తీయరాకుండా ఫ్రీజ్ పరిధిలో పెండింగ్ ఉందని ఇంచార్జి ఎంపిడిఓ వేణుగోపాల్ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ చేసి కరెంటు బిల్లులకు వినియోగిస్తే గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్‌లు అవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, పంచాయతీరాజ్, రెవెన్యూ, మిషన్ భగీరథ, ఐకెపి, అర్టికల్చర్, అర్టీసి తదితర శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు రాగుల సారయ్య, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్, బద్దిపడగ కిష్టరెడ్డి, వివిధశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

చాకరిమెట్లలో పూజలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ప్రజల సహకారంతో జిల్లా మరింత అభివృద్ధి

-జిల్లా కలెక్టర్ రాజర్షిషా

శివ్వంపేట, మార్చి 23 ప్రభాతవార్త: ప్రజలందరూ పూర్తి సహకారం అందించినప్పుడే జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయాన్ని కలెక్టర్ రాజర్షిషాతో పాటు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ దేవాలయాలన్నింటినీ ప్రతి రోజు సమీక్షిస్తూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. బంగారు తెలంగాణ కావాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్దేశమని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ సమస్యలపై ఆరా తీయడమే కాకుండా ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షిస్తున్నామన్నారు.

నేడు చాకరిమెట్లలో సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట...

చాకరిమెట్లలో నూతంగా నిర్మించి రామాలయంలో శుక్రవారం సీతా రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజస్థం ప్రతిష్ట కార్యక్రమాలను వైభవంగా జరిపేందుకు దేవస్థానం పాలకమండలితో పాటు చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రవీందర్ రావు దంపతులు వెండితో తయారు చేయించిన సత్యనారాయణ విగ్రహాలను దేవాలయానికి బహుకరించారు. ఈవో సార శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రముఖులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాఘవేందర్‌రావు, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ షభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసచారి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, ప్రధాన అర్చక

భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భగత్‌సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకం

-ఎఫ్‌సిఐ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట, మార్చి23 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహానీయులు సుఖ్‌దేవ్, రాజ్‌గురు, భగత్‌సింగ్ అమరులైన రోజు వారి బలిదానాలను స్మరించుకుంటూ వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునర్‌అంకితం కావాలని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందరర్భంగా పెద్దశంకరంపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంస్థ మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి, సర్వేశ్వర్, అశోక్, సతీష్‌గౌడ్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో ఘనంగా షహీద్ దివాస్

భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త : పట్టణంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్ననాటినుండే దేశభక్తిని అణువణువునా నింపుకుని భారతదేశాన్ని తెల్లవాడి నుండి విముక్తి కలిగించడం కోసం 1931 మార్చి 23న జైల్లో ఉరి తీసారని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు నాయక్, రమావత్ అర్జున్‌సింగ్, దారం శంకర్, బాబు అసాది, అంకిత్, పవన్, చిన్నగౌడ్, శేఖర్, మధు, అజయ్ మరియు పట్టణ యువకులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్చారం, మార్చి23 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద గురువారం టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ కార్యదర్శి సుల్తానగారి కృష్ణ మాదిగ, మెదక్ జిల్లా అధ్యక్షులు బంగారిగళ్ల దుర్గయ్య మాదిగ, కొల్చారం మండల అధ్యక్షులు గంగరాములు మాదిగ, మండల ఉపాధ్యక్షులు మ్యాతరి ఏసు మాదిగ, మండల కార్యదర్శి పెద్దలింగన్నగారి రాజు మాదిగ, సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన్నగారి ఆగంగౌడ్, టీఎమ్మార్పీఎస్ మండల నాయకులు పెద్దలింగన్నగారి కిష్టయ్య మాదిగ, సుల్తాన్‌గారి దుర్గయ్య మాదిగ, జంగిటి యాదయ్య మాదిగ, చిన్నగారి నర్సింలు మాదగ పాల్గొన్నారు.

గౌడ సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

మెదక్ అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త: గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా ఇంచార్జి ప్రతాప్‌లింగంగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గురువారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా దుర్గప్పగారి అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణాగౌడ్, వెంకట్‌గౌడ్, రమణా గౌడ్, మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజుగౌడ్, కార్యదర్శులుగా భరత్‌గౌడ్, శేఖర్‌గౌడ్, గురుమూర్తిగౌడ్, కిషన్‌గౌడ్, అధికార ప్రతినిధిగా మల్లేశంగౌడ్, కృష్ణాగౌడ్, కోశాధికారిగా సత్యనారాయణగౌడ్, నారాయణ గౌడ్, ప్రచార కార్యదర్శిగా వెంకట్‌గౌడ్, రవిగౌడ్, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులుగౌడ్, రామకృష్ణగౌడ్, పృథ్వీరాజుగౌడ్, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతిగౌడ్, దుర్గంగౌడ్, సిద్ధిరాములుగౌడ్, మనోహర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్, ఆలయ అధ్యక్షులు కొండన్ సురేందర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు ఆరేళ్ల జనార్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి

పెద్దశంకరంపేట, మార్చి 23 ప్రభాతవార్త: చిరు ధాన్యాలు మనిషి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయని, చిరు ధాన్యాల వాడకం అలవాటు చేసుకోవాలని అంగన్వాడీ ఉపాధ్యాయిని సరళ అన్నారు. గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పూలగల్లి అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలతో పోషక విలువలు అందుతాయని అన్నారు. చిరు ధాన్యాల వల్ల ఆరోగ్య సిరి కురుస్తుందని వెనుకటి తరం వారు చిరు ధాన్యాలు తినడం వల్ల ఎంతో ఆరోగ్యకరంగా ఉండేవారని ఆమె పేర్కొన్నారు. కొర్రలు, రాగులు, సజ్జలు, పెసలు, శనిగలు, అరిసెలు, వరికలు తదితర చిరు ధాన్యాల్లో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయని, వాటిని వాడకం అలవాటు చేసుకోవాలన్నారు. వీటిలో పోషక విలువలు, పిండి పదార్థం, పాస్పరస్ ఉంటుందని, దీనివల్ల రోగనిరోధక శక్తి పెరిగి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. గర్భవతులు, బాలింతలు చిరు ధాన్యాల ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 23న ప్రారంభమై ఏప్రిల్ 20వ తేదీ వరకు కొనసాగుతుందని, దీంట్లో భాగంగా రోజుకు ఒక కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తూ పిల్లల తల్లులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

నేడు శివ్వంపేట మండల పరిషత్ సమావేశం

శివ్వంపేట, మార్చి23 ప్రభాతవార్త: శివ్వంపేట మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 24న ఉదయం 11.30 గంటలకు జరుగుతుందని ఇంచార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని తిరుపతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, మార్చి 23 ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వంచేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంలు అన్నారు. గురువారం పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వీరు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం అభివృద్ధి చేసిందని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. బీజేపీ ప్రజలకు మాయ మాటలు చెప్పి మతతత్వం పేరుతో యువతను రెచ్చగొట్టి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను ఈడీ, సీబీఐ దాడులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడులకు ఎవరూ కూడా భయపడేది లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఏ ఒక్క పథకానైనా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.తెలంగాణ అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, పింఛన్లు, దళితబంధు, రైతుబంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే గృహలక్ష్మీ పథకం కింద రూ.3 లక్షల ఆర్థిక సహాయం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ధృడ సంకల్పంతో ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వందకు పైగా అసెంబ్లీ స్థానాలు గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు మురళీపంతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీరమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, పున్నయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఫీడర్ ప్రారంభం..

పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సెకండ్ ఫీడర్‌ను గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంలు ప్రారంభించారు. పట్టణంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో సంగం ట్రాన్స్‌ఫార్మర్లు మొదటి ఫీడర్ క్రిందకు, మిగిలిన సగం ట్రాన్స్‌ఫార్మర్లు రెండవ ఫీడర్ క్రిందకు రానున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలి

మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త: బాలల హక్కులు, చట్టాల అమలుకు బాలల పరిరక్షణ కమిటీ పట్టిష్టంగా పనిచేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీయాదవ్ మాట్లాడుతూ తల్లి దండ్రులకు బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. సిఐ ఫేక్‌లాల్ మధార్ మాట్లాడుతూ బాలల వేధింపులు, వివాహాలు. బాలకార్మికులు, అక్రమ దత్తత జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాక గ్రామాల్లో ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి అక్రమాలు జరిగితే 1098 ఫోన్‌నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఇదిలాఉండగా పోషణ పక్వాడలో భాగంగా 70 మంది అంగన్‌వాడి టీచర్‌లకు యెగా మాస్టర్ సురేందర్ గురూజీ అధ్వర్యంలో శిక్షణ నివ్వడం జరిగింది. అంతేగాక డంగోరియా చారిటబుల్ ట్రస్ట్ వారిచే అంగన్‌వాడి టీచర్లకు,తల్లులకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరళాకుమారి. అంగన్‌వాడి టీచర్ అన్నపూర్ణ, డంగోరియా ట్రస్ట్ మూర్తి, లక్ష్మి, సంగీత పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల అందజేత

విజేతలకు బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ యశోద సత్యనారాయణ

నర్సాపూర్, మార్చి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇబ్రాహింబాద్ గ్రామంలో ఉగాది పండగను పురస్కరించుకొని సర్పంచ్ యశోదసత్యనారాయణ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ యశోద సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. కాగా విన్నర్ జట్టుకు రూ.1000, మెమోంటోను, రన్నర్ జట్టుకు రూ. 500, మెమోంటోలను అందజేశారు. అలాగే టీం లీడర్ వినయ్, సుభాష్, రాకేశ్, మోజిమ్, నాగరాజు, రాజు, చంద్ర ప్రకాష్, సత్యనారాయణ, సూర్యప్రకాష్, కుమార్, విజయ్, మహేశ్, బన్నీలకు బహుమతులను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎర్రకుంటతండా బిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు రాజేందర్‌నాయక్, సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, గ్రామ నాయకులు కొండల్‌రెడ్డి, రాజుగౌడ్, రామాగౌడ్, ఉప సర్పంచ్ నూనెపోచయ్య, వార్డు సబ్యులు బాబు తదితరుల పాల్గొన్నారు.

రామాయపల్లిని గ్రామ పంచాయతీగా మార్చాలి

భాగ్యనగరంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న రామాయపల్లి గ్రామస్తులు

చిన్నశంకరంపేట, మార్చి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని రామాయపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయలని గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని భాగ్యనగరంలోని ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, శాలిపేట సర్పంచి పోచయ్య, ఉప సర్పంచి ఆంజనేయులు, వార్డు సభ్యులు కిష్టారెడ్డి, మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొమురవెల్లి, మార్చి 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన నర్సింలుగౌడ్ బాధిత కుటుంబానికి దండ్యాల వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి చేతుల మీదుగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కెవిల్‌న్‌రెడ్డి, బూరుగు సురేష్‌గౌడ్, బుడగం కృష్ణారెడ్డి, గన్నెబోయిన శ్రీనివాస్‌గౌడ్, సానాది కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుబ్బాక, మార్చి 23, ప్రభాతవాత్త: కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఎంపిపి కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం గోసాన్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ దొండడి లక్ష్మి, ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మినారాయణ గౌడ్, రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి పంతులుతో కలిసి ఎంపీపీ, జెడ్పిటిసిలు కసలి ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకుని మందులు, కంటి అద్దాలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబాటి దుర్గస్వామిగౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు హరీబాబు, అంగన్‌వాడి సూపర్‌వైజర్ స్వరూప, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆస్కె నర్సింలు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్లకు బీమా పత్రాలను అందజేస్తున్న గాలి అనిల్‌కుమార్

డ్రైవర్లకు భరోసా కల్పించేందుకు 'బీమా'

నర్సాపూర్, మార్చి 23 ప్రభాతవార్త: తెలంగాణ సేవ టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుల గాలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు బీమా సౌర్యం కల్పించారు.గురువారం నర్సాపూర్‌లోని యాదవ సంఘం భవనంలో తెలంగాణ సేవ టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్‌లకు బీమా పత్రాల అందజేశారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ సేవ టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుల గాలి అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా డ్రైవర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, నాయకులు సోమన్నగారి లక్ష్మిరవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు శ్రీనివాస్‌గుప్త తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ డ్రైవర్‌ల జీవితా లకు భరోసా ఉంటుందన్న ఉద్దేశంతో ఆల్ టాక్సీ డ్రైవర్‌లకందరికి బీమా సౌకర్యం కల్పించానన్నారు. నర్సాపూర్, తూప్రాన్ పరిధిలోని 10 వేల మంది డ్రైవర్లకు బీమా సౌకర్యం కల్పించానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రాల అశోక్, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణగౌడ్, సురేశ్‌నాయక్, అజ్మత్, సంఘం నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

చిన్నశంకరంపేట, మార్చి 22, ప్రభాతవార్త: గర్భిణిలు,పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని రుద్రారం సర్పంచి మంచాల లక్ష్మణ్ తెలిపారు. గురువారం మండల పరిధి రుద్రారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సిరి దాన్యాలు,విషిష్టతపై పిల్లలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తినడం ద్వారా వచ్చే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

జంగరాయిలో బోనాలను ఊరెగిస్తున్న మహిళలు

చిన్నశంకరంపేట, మార్చి 22, ప్రభాతవార్త: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని మండల పరిధి జంగరాయి గ్రామంలో బోనాలను ఘనంగా ఊరెగింపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బండెల జ్యోతితో, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అలాగే గజగట్లపల్లి గ్రామంలో బండ్లు,బోనాలను ఊరెగింపారు.

మండలానికి 78 లక్షల సిడిపి నిధుల మంజూరు

సిడిపి నిధుల మంజూరుపత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

పాపన్నపేట, మార్చి 23, ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి పాపన్నపేట మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ. 78.5లక్షలు మంజూరు చేస్తూ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మంజూరుపత్రాలను అందచేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లకు, ఎంపిటిసి సభ్యులకు పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రామతీర్థం, సీతా నగర్, ఆరేపల్లి, కందిపల్లి, కొంపల్లి, లక్ష్మీనగర్, మల్లంపేట, మిన్పూర్, నార్సింగి, నర్సింగరావుపల్లి తదితర గ్రామాల్లో సిసి రోడ్లను నిర్మించేందుకు నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు కుబేరుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు శ్రీనాథ్‌రావు, లింగారెడ్డి, నార్సింగ్ గోపాల్‌రెడ్డి, కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీనగర్ ఏడుకొండలు, నర్సింగరావు పల్లి విఠల్, సతానగర్ ఆశయ్య, రామతీర్థం కురుమ సంగం అధ్యక్షులు సాయిలు, ఏడుపాలయ ఆలయ మాజీ డైరెక్టర్ చెన్నగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి కి గాయాలు

జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: రోడ్డుప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి గాయపడినసంఘటన చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలో గురువారం తెల్లవారుజామున జరిగింది. ఎస్ఐ కాశీనాథ్ కథనం ప్రకారం... జాతీయ రహదారిపై సత్వార్ గ్రామ శివారులోని సాయి పెట్రోల్ పంప్ సమీపంలో ముంబాయి వైపు నుంచి వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొందన్నారు. ప్రమాదంలో గాయపడిన అతడిని(25 నుంచి 30సంవత్సరాలు)ను జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

కొల్చారం, మార్చి 23 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో బయలుదేరిన సమయంలో ఏఎస్ఐ తారాసింగ్, సిబ్బంది మల్లేశం, మహేష్‌కుమార్‌లు వాళ్ల ఇంటికి వెళ్లి అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభు త్వాన్ని, పోలీసులను ఒకటే హెచ్చరిస్తున్నామని, మీరు అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ పార్టీని అణచివే యాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కుం టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీఎస్‌పీఎస్సీ లీక్‌పై విచారణ చేసి దోషులను శిక్షిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమం, మండల జనరల్ సెక్రటరీ గంగసాని మహేశ్వర్‌రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాములు, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చౌరిగారి వెంకట్, నర్సాపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ నాయకులు పట్లోరి అనిల్ కుమార్, నాయకులు రాజ్యంగారి రవి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ తారాసింగ్, కానిస్టేబుల్ మహేష్‌కుమార్, మల్లేశం ఉన్నారు.

శివ్వంపేటలో...

శివ్వంపేట అరెస్టయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

శివ్వంపేట, మార్చి 23 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి శివ్వంపేట మండలం నుండి తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్న మండల పార్టీ అధ్యక్షులు కె.సుదర్శన్‌గౌడ్‌తోపాటు నాయకులు, కార్యకర్తలను శివ్వంపేట ఎస్ఐ రవి కాంత్‌రావు ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేయడం జరిగిది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ జరిపినందుకు గాను ఆందోళన చేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తరలివెళ్తున్న విషయం తెలిసిందే. శాంతయుతంగా వెళ్తున్న తమను అరెస్టు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కె. సుదర్శన్‌గౌడ్, నాయకులు భాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మంతూరి రమేష్, కమలయ్యగారి సత్య నారాయణ, తిరుపతి, రాథోడ్, హమీద్, కమ్మరి ఆచారి, పాండ్య ఉన్నారు.

నర్సాపూర్‌లో...

అరెస్ట్ అయిన కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త: టిపిసిసి రేవంత్‌రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తు గురువారం సీట్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా నర్సా పూర్ లో కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూపు 2 ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వం బాధ్యత వహించాలని పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించి సీట్ కార్యాలయాన్ని గురువారం ముట్టడి చేయాలని ఆయన పిలుపునివ్వడ

నిరసన వ్యక్తం చేస్తున్న తండాల వాసులు

తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయండి

-కుందన్‌వానిపల్లిలో తండా వాసుల ధర్నా...

అక్కన్నపేట, మార్చి 23, ప్రభాతవార్త : మండలంలోని చౌటతండా, సరిరాంతండా, పంచరాయితండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తండాల వాసులు చౌటకుంట నుండి కుందన్‌వానిపల్లి వెళ్లే దారిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండాల నుండి గ్రామ పంచాయతీకి దూరంగా ఉండడంతో ఇబ్బందులకు గురౌతున్నామన్నారు. ఈ తండాలలో 2వేలకు పైగా జనాభా ఉండడంతో పాటు 500లకు పైగా ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ వెంటనే స్పందించి తమ తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం అక్కన్నపేట మండల ప్రజాపరిషత్ అధికారికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మాలోతు రవి, సక్కుబాయ్, నాగమ్మ, నరేష్, ఆంజనేయులు, భోక్య, చందు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత మార్కల్ జట్టు

-బహుమతులు అందచేసిన సిఐ, ఎస్‌ఐ

క్రికెట్ కప్‌ను అందచేస్తున్న సిఐ, ఎస్‌ఐల దృశ్యం

న్యాల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలోని హుసెల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో టోర్నీ విజేతగా మార్కల్ జట్టు నిలిచింది. టోర్నీ విజేత జట్టుకు జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశం, హద్నూర్ ఎస్‌ఐ వినయ్‌కుమార్‌లు కప్పులు, బహుమతులు అందచేశారు. టోర్నీ రన్నర్‌గా హుసెల్లి గ్రామం నిలిచింది. ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో సిఐ, ఎస్‌ఐలు ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేసి ప్రోత్సాహం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుదారాణి వెంకట్‌రెడ్డి,మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొల్చారంలో పాచి బండ్ల ఊరేగింపు

కొల్చారం, మార్చి23 ప్రభాతవార్త: మండల కేంద్రమైంలో రెండవ రోజైన గురువారం పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కొల్చారం గ్రామ శివారులోని ఎల్లమ్మ, పోచమ్మ, రాధమ్మలకు గ్రామ దేవతలకు రెండవ రోజు భజా భజంత్రీలతో గ్రామం నుండి పాచి బండ్ల ఊరేగింపు గ్రామ దేవతల గుడి చుట్టూ ఘనంగా ప్రదిక్షణలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు జాతర నిర్వహించారు. ప్రజలు గ్రామ దేవతల ఆలయాల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

జగదేవ్‌పూర్, మార్చి 23 (ప్రభాతవార్త): రైతులు వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌ఫామ్ పంట సాగును ఎంచుకొని లాభాలబాట పట్టాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గురువారం రైతు 10 ఎకరాలలో సాగు చేసిన ఆయిల్‌ఫామ్ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట యొక్క సాగు, నీటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మండలంలో 425 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ పంట సాగు చేస్తున్నారని, సాంప్రదాయ నూనెగింజ పంటలతో పోలిస్తే ఆయిల్‌ఫామ్ పంట 5 నుండి 6 రెట్లు ఆయిల్ దిగుబడి ఇస్తుందని, మొక్కలు నాటి నాలుగో సంవత్సరం నుంచి పంట చేతికి వస్తుందని, 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో రైతులు ఆదాయం పొందవచ్చున్నారు. మండలంలోని రైతులు ఎక్కువ మొత్తంలో ఆయిల్‌ఫామ్ సాగుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, ఇటిక్యాల క్లస్టర్ ఏఈఓ కలీల్, రైతులు కొత్త లక్ష్మారెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ సరుకులు ఎంతో అవసరం

-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, మార్చి 23 (ప్రభాతవార్త): నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ప్రతి నెలా అందజేసే రేషన్ సరుకులు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన రేషన్ దుకాణాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ రేషన్ సరుకులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు ఎన్నో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, స్థానిక సర్పంచ్ భాగ్యబిక్షపతి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యపై అవగాహన సదస్సు

జగదేవ్‌పూర్, మార్చి 23 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో గురువారం సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో చదువు యొక్క గొప్పతనం గురించి గ్రామ ప్రజలకు విద్యార్థులచే నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో తల్లిదండ్రులు చదువు లేకపోవడంతో ఎదుర్కుంటున్న సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జానెట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

-సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించకుండా లక్కీ డ్రా ద్వారా పంపిణీచేసి పేదల మధ్య కొట్లాట పెట్టి చోద్యం చూస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో వచ్చిన పట్టాలు, తాజాగా రెండు దఫాలుగా సర్వే నిర్వహించిన సర్వేలోని పేర్లు లేకపోవడం, అనేక మంది నిరుపేదల పేర్లు లేకపోవడం సర్వే ఎంత సక్రమంగా జరిగిందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకు ఉంటున్న వారికి, గుడిసెల్లో నివాసముంటున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు

జిన్నారం పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గౌరారం పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు

కాంగ్రెస్ శ్రేణుల ముందస్తు అరెస్టు

వెల్దుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టబోయే నిరుద్యోగ నిరసనకు వెళ్లకుండా మండల కేంద్రమైన వెల్దుర్తిలో గురువారం ఉదయం కాంగ్రెస్ శ్రేణుల ఇళ్ల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, మాజీ సర్పంచి దుర్గాగౌడ్‌లతో పాటు పలువురిని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి విచారణకు నిమిత్తం నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఆయనకు సంఘీభావంగా వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిస్థితి చూస్తుంటే పోలీసుల రాజ్యం కనిపిస్తుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఒక కుటుంబానికే పరిమితమైందని, ప్రజల హక్కులను కాలరాస్తున్నారన్నారు. రాబోయే రాజుల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. ప్రశ్నా పత్రాల లీకేజీలో ఎంతటి వారినైనా తక్షణమే అరెస్టు చేయాలని, నిరుద్యోగులకు నష్ట పరిహారం చెల్లించి వెంటనే పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం వారిని స్వాంత పూచీకత్తుపై విడుదల చేశారు.

జిన్నారం మండల నేతలు...

పటాన్‌చెరు, మార్చి23 ప్రభాతవార్త:
టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంలో టీపీసీసీ రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు నేడు జరవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సిట్ కార్యాలయానికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరుతుండగా వారిని అడ్డుకొని అరెస్టు చేసి జిన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇలా తమని అక్రమంగా అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనకు ప్రజలు అతి త్వరలోనే చరమగీతం పాడుతారని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపే హక్కులను తెలంగాణ ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. రాత్రి పగలు లేని తేడా లేకుండా అహర్నిశలు కష్టపడి చదువుతున్న విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహించారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచి శ్రీకాంత్‌రెడ్డి, ఆది మల్లేష్, మేదరి శంకరయ్య, గోపాల్‌రెడ్డి, యనగండ్ల నరేందర్, వడ్ల నరేష్, సంజీవ్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు, ముందస్తు అరెస్టులు సరైందికాదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిట్ కార్యాలయానికి విచారణకు వెళ్తున్న సందర్భంగా అతని ఆదేశాల మేరకు గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌కు తరలివెళ్ళే తరుణంలో ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌తో పాటు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మొనగారి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే సమయం దగ్గరలోనే ఉందన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా భయపడేదిలేదని, ప్రతిపక్ష పార్టీగా ప్రజలతో మమేకమై ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిరెడ్డి, స్వామి, షఫీయుద్దీన్ తదితరులు ఉన్నారు.

వర్గల్ మండల నాయకులు...

వర్గల్, మార్చి 23 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఆయనకు మద్దతుగా హైద్రాబాద్‌కు వెళ్తున్న వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ నేతలను గౌరారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వర్గల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీలో కీలక పాత్ర వహించిన ఐటి ఉద్యోగులను అరెస్ట్ చేయకుండా మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డికి సిట్ నోటీసులు పంపడం దారుణమన్నారు. రేవంత్‌రెడ్డి సిట్‌కు హాజరవుతుండగా తాము మద్దతు తెలుపుతూ వెళ్తున్న క్రమంలో అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ నాయకులు పిట్ల రాజు, సల్మాన్, నంద కుమార్, మహేష్ తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు ఉపాధి హామీ కూలీ మృతి

తొగుట, మార్చి 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని జప్తిలింగారెడ్డిపల్లికి చెందిన బ్యాగరి ఉమ్మరాజు గురువారం ఉపాధి హామీ పనిలో ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిఆర్‌డిఓ గోపాల్‌రావు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. పరామర్శించి వారిలో ఎంపిడిఓ శ్రీధర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, చిలువేరి రాంరెడ్డి, కో-అప్షన్ సభ్యులు కలిమొద్దీన్, బక్క కనకయ్య, ఎపిఓ కిషన్, ఎఫ్ఎ నీల నర్సింలు తదితరులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్

పెద్దేముల్, మార్చి 23, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో జనచైతన్య వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. అంతె గాకుండా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26న మధ్యాహ్నం 12-00 గంటలకు నిర్వహించే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఇట్టి యాత్రకు గ్రామ సేవకులు,అంగన్‌వాడి టీచర్స్, ఆశావర్కర్లు, పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, లింగేష్, రా జు, నాగప్ప, మైబు, వెంకటయ్య, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు హెల్త్‌కిట్ల పంపిణీ

కొత్తూర్, మార్చి 23, ప్రభాతవార్త : కొత్తూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం హెల్ కిట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... .ప్రతి కిట్‌లో ఉద్యోగుల కు ఉపయోగపడే మాస్కులు, శానిటైజర్లు, సబ్బులు, బూట్లు, రెయిన్ కోట్లు మొదలైన 11రకాల వస్తువులు ఉన్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనరేట్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, బ్యాగరి ప్రసన్నలతయాదవయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి నర్సింహా, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అమర వీరుల త్యాగాలు మరువలేనివి

షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) : దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా అమరులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని షాద్‌నగర్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ అన్నారు. గురువారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా 22వ వార్డులో ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద కౌన్సిలర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా స్థానిక కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ మాట్లాడుతూ... 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ త్యాగాన్ని ఎన్నటికి మరువలేనిదని, నేటి యువత ఆయనను స్ఫూర్తి గా తీసుకోని దేశ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవి ధంగా భగత్ సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసిందని, కాసేపట్లో ఉరికంభం ఎక్కబోతున్న భగత్ సింగ్ ముఖంలో కాసింత కూడా భయం, ఆందోళన లేకపోవడం పట్ల ఆయన దేశభక్తి గొప్పత నాన్ని ప్రజలకు తెలియజేస్తుందని ఆమె కొనియాడారు. భగత్ సింగ్ మొక్క వోని ధైర్యంతో ఉరి కొయ్య ముందు నిలుచున్నారని, ఆయన వెంటే ఆయన స్నేహితులు సహితం దేశం కోసం తమ ప్రాణాలు అర్పించడానికి ఎప్పుడో సిద్ధమయ్యామని వాళ్లు నినాదించడం చాలా గొప్ప విషయమన్నారు. దేశం కోసం వాళ్ల తెగువ, సాహసమే నేటి తరాలకూ ఆదర్శం కావాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ కొండ చంద్రశేఖర్‌గౌడ్, కార్మిక నేత పినపాక ప్రభాకర్, బీఆర్ఎస్ మున్సిపల్ కార్యదర్శి మలినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటిసి శంకర్ అకాల మరణం బాధాకరం

-ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

చౌడపూర్ మార్చి23,ప్రభాతవార్త :
మండల కేంద్రం చౌడపూర్‌కి చెందిన ఎంపిటిసి శంకర్ అనారోగ్యం బారినపడి అకాల మరణం చెందడం బాధకరం అని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి భరోసా కల్పించారు. గురువా రం చౌడపూర్‌లోని శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు.తక్షణ సహాయంగా పదిలే రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యేతో పాటు కె.రాజు,సుధాకర్ రెడ్డి, నాగరాజు,నరసింహ, నర్సింలు,యాదయ్య,మోబిన్,బీఆర్ఎస్ నాయ కులు పరామర్శించారు.

దళితుల దేవాలయ బహిష్కరణ హేయమైన చర్య

- అగ్రకుల అహంకార సర్పంచ్‌ను భర్తరఫ్ చేయాలి

-ఉమ్మడి మండలాల ఎమార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్

నందిగామ మార్చి23,ప్రభాతవార్త : వికారాబాదు జిల్లాలో కేరెళ్ల గ్రామం లో ఉగాది పర్వదినం రోజున దళితుల దేవాలయ బహిష్కరణ అత్యంత హేయమైన చర్య అని ఉమ్మడి కొత్తూరు,నందిగామ మండలాల ఎమార్పి ఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పండగ రోజున దళితులను గుడి బహిష్కరణ చేసిన అగ్ర కుల సర్పంచ్ నర్సింహా రెడ్డిని బర్తరఫ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయ న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కుల దురహంకారంతో సర్పంచ్ వ్యవ హరించి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడని మండిపడ్డారు.ఇలాంటి సం ఘటనలు పునారావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ,లేని యేడ ల ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఫీపుల్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :
తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌ను ప్రారంభించారు. గురువారం తాండూరు మండ పరిధి లోని గౌతాపూర్, చెంగోల్, గోపన్‌పల్లి గ్రామాలలో ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ ఎస్ఐ విమల, సర్పంచ్ రాజప్ప, కళాశాల కరస్పాండెంట్ ఉత్తంచంద్, ప్రిన్సిపాల్ సత్యానంద్ ప్రోగ్రామ్ అఫీసర్‌లు రవీందర్‌రెడ్డి, స్వాతి, మంజుల తదితరులు పాలొ న్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామాల లో చేపట్టే వివిధ సేవాకార్యక్రమాలు వివరించారు. విద్యార్థులు 7 రోజుల పాటు ఆయా గ్రామాలలో ప్రజల దగ్గరే ఉంటూ వేసవిలో సంభవించే వడదెబ్బ, నీటి ప్రాముఖ్యత, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజిలప్ప, వీరన్న, ప్రశాంత్‌కుమార్, మంజులబాయి, నాగేశ్వరచారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను శుభ్రం చేయించిన అధికారులు

మొయినాబాద్, మార్చి 23, ప్రభాతవార్త : వార్త కథనానికి స్పందన మొయి నాబాద్ మండలంలోని కాశింబౌలి పంచాయితీ అనుబంధ గ్రామమైన నజీబ్ నగర్ గ్రామ రెవెన్యూలోని మృతసంజీవని ఆశ్రమంలో ప్రాంగణంలులో అర్ధరాత్రి సమయంలో ఇష్టానుసారంగా వ్యర్థాలను కాల్చుతు, పర్యావరణం, ఇటు గ్రామస్థులకు పోగ కమ్ముకోని తీవ్ర ఇబ్బందుకు గురౌతున్నారని గ్రామస్తు లు వార్త పత్రిక ద్వార అధికారులు స్పందించాలంటు ఇచ్చిన కథనానికి అధికా రులు స్పందించి వెంటనే ఉదయం పంచాయితీ సెక్రెటరి మహేశ్వర్ గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకోని ఆశ్రమం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న చెత్తను పూర్తిగా తీసివేసి శుభ్రం చేశారు, ఇంకోక్కసారి ఇక్కడ కాల్చకూడదని, ఏమైన చెత్త ఉంటే గ్రామ పంచాయితీ సిబ్బంది వస్తుందని రోజు చెత్త బండిలో వేయాలని వారికి సూచించారు, ఇంకోక్కసారి ఇలాంటి వ్యర్థాలను కాల్చోదం టు హెచ్చరించారు. మరోకసారి వ్యర్థాలను కాల్చితే ఆశ్రమం పై చర్యలు తీసు కుంటామని అన్నారు. వార్త కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకు న్నందుకు గాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో నెలల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం దోరకడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాద ప్రభుత్వ విధానాలపై పోరాడాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

పటాన్‌చెరు, మార్చి23 ప్రభాతవార్త:
భగత్‌సింగ్ బలిదాన స్ఫూర్తితో కార్పోరేట్లు, సామ్రాజ్యవాద, మతోన్మాద ప్రభుత్వ విధానాలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఐ టీయూ రాష్ట్రఅధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో శాండ్విక్ పరిశ్రమ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించ చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ బ్రిటీష్ వారి నుండి రాజకీయ స్వాతంత్ర్యం సాధించడం మాత్రమే లక్ష్యం కాకూడదని, భారతదేశంలోని రైతాంగం, శ్రామికులు, శ్రమ దోపిడీ లేనటువంటి సమాజం కోసం పోరాడాలని సోషలిస్టు దృక్పథంతో హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను సాధించి భగత్‌సింగ్ జాతీయ ఉద్యమంలో వీరోచిన పాత్ర నిర్వహించాడన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని దేశ ప్రజల ముందుంచాడని అన్నారు. వాస్తీయ భవజాల వ్యాప్తికి కృషి చేసిన భగత్‌సింగ్ మార్క్సిస్టు అవగాహనతో ఉద్యమాన్ని ప్రారంభించి అతి చిన్న వయస్సులో ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు అమరవీరులని, వీరి తానయగాలను ప్రేరణగా తీసుకొని కార్పోరేట్ బహుళజాతి సంస్థలు, సామ్రాజ్యవాద శక్తులు భారత ప్రజలపై సాగిస్తున్న అమానూష దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ లౌకిక విధానాన్ని కాపాడుకోవడమే భగత్‌సింగ్‌కు అందించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ క

సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

హుస్సేన్ నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

న్యాల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో 20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గురువరం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్ఞానేశ్వర్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ మండల అధ్యక్షులు ఎల్‌కెల్ నర్సింహారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రవి ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు మారుతి యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, భూమారెడ్డి, మఠం శివస్వామి, మజీద్‌పటేల్, పాండురంగారావు పాటిల్, జనార్ధన్‌రెడ్డి, అనీల్, గోపాల్‌రెడ్డి, ఉమేశ్ పాటిల్, విఠల్, ఈశ్వర్, బాబులూ, కైరత్‌పటేల్, సిద్దారెడ్డి తదితరులు ఉన్నారు.

దూదగొండలో...

సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూర్, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలోని దూదగొండ గ్రామంలో 20 లక్షల సిడిఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు గుర్తు చేశారు.

కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

సదాశివపేట, మార్చి 23, ప్రభాతవార్త: పట్టణంలోని 8వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండవ విడత శిబిరాన్ని గురువారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశ, లక్ష్యాన్ని నెరవేర్చేలా శిభిరాలను సద్వినియోగం చేసుకుంటూ తమ కండ్లను ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు శతని శ్రీశైలం, విద్యాసాగర్ రుఎడ్డి, చైదరి ప్రకాశ్, మోబిన్, గుండు రవి, కోడూరి అంజయ్య, చీల మల్లన్న, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డుకు ఎంపికైన బసవరాజు స్వామి

కంగ్టి, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలోని దేడుల్‌వాడి గ్రామానికి చెందిన ఎం.బసవరాజుస్వామి పురోహితంలో, వాస్తు శాస్త్రంలో అగ్రగామిగా నిలిచి నిలిచి నంది అవార్డుకు ఎంపకయ్యారు. ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కళానిలయం సేవా సంస్కృతి సంఘం ఆధ్వర్యంలో వైదిక పురోహిత శిరోమణితో పాటు నంది అవార్డును అందచేయనున్నారు. నంది అవార్డుకు ఎంపికైన బసవరాజు స్వామిని పురోహిత సంఘాల నాయకులు, ఆయా సంఘాల నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సర్పంచ్ రాజు ఘనంగా సన్మానించారు. అంతకుముందు మనూర్‌లో మీ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, ఎంపిటిసి సభ్యులు రాములు, సర్పంచ్‌లు శివాజీరావు, రాజు, ఉప సర్పంచ్ సద్దాం, కో-ఆప్షన్ సభ్యులు లక్ష్మారెడ్డి, నాయకులు నాగేందర్, జైపాల్‌రెడ్డి, దేవిదాస్, గోరకపటేల్, రాంభూపాల్‌రెడ్డి, శివకుమార్, చెన్నగౌడ్ పాల్గొన్నారు.

వివేకానంద సేవా సమితి నూతన కార్యవర్గం

వివేకానంద సేవా సమితి నూతన కార్యవర్గం దృశ్యం

మనూర్, మార్చి 23, ప్రభాతవార్త: శ్రీ శోభకృత్ నామ సంవత్సరం పర్వదినమైన బుధవారం వివేకానంద సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎస్ పండి, అదనపు అధ్యక్షులుగా టి.వెంకట్, ప్రధానకార్యదర్శిగా ఎం.జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులుగా హన్మంతు, యు.రాజేందర్, కార్యదర్శిగా ఎం.పండరి,ఎస్ శ్రీకాంత్, కోశాధికారిగా రాజశేఖర్, యం మహేష్, ప్రింట్ మీడియా కార్యదర్శిగా జె నగేశ్, సోషల్ మీడియా ఇంచార్జిగా జి నవీన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా సిహెచ్ జగదీశ్వర్, సిహెచ్ రమేష్, జి శంకర్, సిహెచ్ దుర్గా ప్రసాద్, జి ప్రభాకర్‌రెడ్డి, ఎన్ శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు సిద్దేశ్వర్, న్యాయవాది మారుతిరెడ్డి, ఆర్ సంగారెడ్డి, జి సిద్దారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వివరామకృష్ణరెడ్డి, రాజశేఖర్, శివశంకర్ జోషి, సతీష్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ భయపడదు

సిద్ధిపేట రూరల్, మార్చి 23, ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తే భయపడే ప్రసక్తిలేదని డీసీసీ ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్య చంద్రవర్మ, డీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని సిట్ విచారణకు రావాలని అదేశాలు జారీ చేయడంతో హైదారాబాద్‌కు తరలి వెళ్తారన్న సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన మాట్లాడితే సిట్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. గత కొద్ది నెలల నుంచి పైసా పైసా కూడా పెట్టి కోచింగ్ సెంటర్లకు వెళ్లి నిరుద్యోగులు పరీక్ష రాస్తే టిఎస్‌పిఎస్‌సికి చెందిన ఉద్యోగులు పేపర్ లీకేజీ చేయడం దారుణమన్నారు. లీకేజీల వెనుక మంత్రులు, ఇతర ప్రమేయం ఉందని రేవంత్‌రెడ్డి ఆరోపిస్తే పోలీసులు విచారణకు రమ్మని నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పేపర్ లీకేజీకి పాల్పడిన నిందితులను ప్రజా కోర్టులో బహిరంగంగా శిక్షించాలన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అరెస్టయిన వారిలో పార్టీ నాయకులు కలీమొద్దీన్, వహాబ్, షాబుద్దీన్, మున్నా ఉన్నారు.

ముక్తాపూర్‌లో పోషన్ పక్వాడ్

నాగల్‌గిద్ద, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలోని ముక్తాపూర్‌లో గురు వారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్‌వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందన్నారు. బాలబాలికలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్, కార్యదర్శి కిష్టఫర్, నాయకులు కృష్ణప్రసాద్, జ్ఞానేశ్వర్, క్రిష్ణ, ఆశా కార్యకర్త దేనుక పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాలను జయంప్రదం చేయాలి

పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశాలను జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్‌లోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం తథ్యమని, అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుకున్నాయన్నారు. ఎన్నికలను పురస్కరించుకుని ఓట్లు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్ పార్టీకే ఉందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భారత దేశంలోని మరే రాష్ట్రంలో చేపట్టని అభివృద్ధి తెలంగాణలో చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఏప్రిల్ 9వ తారీఖు ఆదివారం ఉదయం 10గంటలకు తెల్లాపూర్ మున్సిపల్ టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,అందుకు ప్రతి ఒక్క కార్యకర్త సమావేశంలో పాలుపంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, మున్సిపల్ వస్ చైర్మన్ రాములుగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు

సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 23ప్రభాతవార్త: భారత విప్లవవీరుడు భగత్‌సింగ్ 92వ, వర్ధంతిని గురువారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అరంతకం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ హిందుత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం, ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణకై పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ, సహాయ కార్యాదర్శి గంజి హర్షిత్, కోశాధికారి ఆర్.శ్రీకాంత్, డివిజన్ నాయకులు పవన్‌కళ్యాణ్, శివసాయి, సురేష్, వరప్రసాద్, విక్రాంత్, సాయికుమార్, అనిల్, మహేష్, రామకృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో..

బలిదాన్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ వర్ధంతిని గురువారం ఆయన చిత్రపటానికి పేలమాలలు వేసి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నివాళులు ఆర్పించారు. ఈకార్యాక్రమంలో సభ్యులు అఖిల్, వృద్ధి, శ్రీకాంత్, దర్శన్, నవీన్, జానీ, సిద్దు, ఆరుణ్ పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

భగత్ సింగ్ విగ్రహానికి పూజలు చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

సంగారెడ్డి టౌన్, మార్చి 23, ప్రభాతార్త: భగత్‌సింగ్ సూర్తితో ఉద్యమిద్దామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఖాజా హర్షద్దుద్దీన్ అన్నారు. గురువారం భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌ల 92వ వర్ధంతిని పురస్కరించుకుని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య ఆధ్వర్యంలో సంజీవ్‌నగర్ వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాల్‌రాజ్, కుఎ జగన్, మహేందర్‌రెడ్డి, పుండరీకం తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో...

భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సిపిఐ నాయకులు

చేర్యాల, మార్చి 23, ప్రభాతవార్త : భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముస్త్యాల, చేర్యాల, ఆకునూరు గ్రామాల్లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ దేశంలో బిజేపి నేతృత్వంలో జరుగుతున్న మతోన్మాద, కార్పోరేట్ దోపిడికి వ్యతిరేకంగా లౌకిక ప్రగతిశీల శక్తులు ఏకమై మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కేసిరెడ్డి బాల్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడెపు సుదర్శన్, ఏఐటియూసీ మండల నాయకులు చింతల బాబు, సిద్దిరాం భద్రయ్య, అవధూత చంద్రశేఖర్, సురేందర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

-ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, మార్చి 23,ప్రభాతవార్త : భగత్‌సింగ్ ఆశయసాధనకు నేటి యువత కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జనగాం రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.గురువారం ఆయన 92వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆ సంఘం నాయకులతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పున్నసాయి,యువ మహిళా నాయకులు మంజూల, సాయిప్రసాద్,రమేష్,శ్రీనివాస్,అరుణ్,ప్రవీణ్,ఆకాష్‌తో పాటు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి.

-ఏఐపిఎస్‌యూ జిల్లా కో కన్వీనర్ గడిపె సుజిత్

భగత్‌సింగ్,జయంతి,వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐపిఎస్‌యూ జిల్లా కో కన్వినర్ గడిపె సుజిత్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన 92వ వర్ధంతి కార్యక్రమాన్ని హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు రాజు,మల్లేష్,శివకుమార్,అంజితో పాటు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నాగల్‌గిద్దలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు

నాగల్‌గిద్ద, మార్చి 23, ప్రభాతవార్త: టీఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజిని నిరసిస్తూ గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. నాగల్‌గిద్దలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేరావు మాట్లాడుతూ పేపర్ లీకేజికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌ఠాణాకు తరలించారు. సాయంత్రం స్వంత పూచి కత్తుపై నాయకులను పోలీసులు విడుదల చేశారు.

పోలీసు ఠాణాకు కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఝరాసంగం, మార్చి 23, ప్రభాతవార్త: టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తలపెట్టిన టిఎస్‌పిఎస్‌సి కార్యాలయ ముందు నిర్వహించే ధర్నాకు వెళుతున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, సిహెచ్ దత్తు, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్, ఖదీర్ తదితరులు ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లె ప్రజలు పతనం పాడనున్నారని నాయకులు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావంతో జీవనం సాగించాలి

-తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి

పాపన్నపేట, మార్చి 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామ శివారులోని ఉమా కేదారేశ్వర స్వామి ఆలయ 40వ వార్షికోత్సవాలను గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరై ఆలయంలో వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయలో ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి మహాపూజ, సంతోష మాతకు కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ పార్థ నర్సింలు గుప్తా, సర్పంచ్ సంజీవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, దిమ్మయ్య గారి భూమయ్య, ఆలయ అర్చకులు రాజశేఖర్‌శర్మ, రామశర్మ, శ్యాంసుందర్ శర్మ, చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పందిల్ల, నాగారం, మీర్జాపూర్, మాలపల్లి గ్రామాలకు సతత్ వికాస్ పురస్కార్ అవార్డు

అవార్డు ప్రదానం చేస్తున్న ఎంపిపి,ఎంపిడివో

హుస్నాబాద్, మార్చి 23, ప్రభాతవార్త : మండలంలోని పందిల్ల, నాగారం, మాలపల్లి, మీర్జాపూర్‌గ్రామాలకి దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు లభించినట్లు ఎంపిపి లకావత్‌మానససుభాష్ తెలిపారు. గురువారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్, బత్తుల సునితశ్రీనివాస్,బత్తుల మల్లయ్య,తరాల లత మహేందర్‌లతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులకు ఎంపిడివో కుమారస్వామితో కలసి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో అందజేసే దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో మండలంలోని గ్రామాలు మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆకాక్షించారు.

అక్కన్నపేట మండలంలో...

అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు లభించినట్లు ఆ గ్రామ సర్పంచ్ గద్దల రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రోజున అక్కన్నపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈ అవార్డును ఎంపిపి లక్ష్మిభీలునాయక్,ఎంపిడివో చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.ఈ అవార్డుకు సహకరించిన గ్రామస్థులకు సర్పంచ్ గద్దల రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజిని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌లోని టిఎస్‌పిఎస్‌సి కార్యాలయ ముట్టడికి పిలుపు ఇవ్వడంతో నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టుచేశారు. కాంగ్రెస్ నాయకులను పోలీసు ఠాణాకు తరలించి సాయంత్రం స్వంత పూచికత్తుపై వదిలేశారు. జహీరాబాద్ ఠాణాకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్ మండల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, నాయకులు నస్రుల్లాఖాన్, యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ రాజు నాయక్, నిజాముద్దీన్ తదితరులను తరలించారు.

10 విద్యార్థులకు పరీక్ష కిట్‌ల పంపిణీ

జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: టీబేస్ జహీరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు గురువారం పరీక్ష కిట్‌లను అందచేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎస్టీ, మొగుడంపల్లి మండలంలోని ఎస్టీ వసతి గృహం విద్యార్థులకు టిబేస్ రాష్ట్ర అధ్యక్షులు పిపి రాథోడ్ సహకారంతో టిబేస్ రాష్ట్ర, జిల్లా, డివిజన్, తాలుకాల నాయకులు తులసీరాం రాథోడ్, అర్జున్ చహాన్, తుకారం చవాన్, హన్మంతు పవార్‌ల ఆధ్వర్యంలో టీబచేస్ నాయకుఉలు పరీక్ష కిట్‌లను అందచేశారు.

బోనాలతో ఆలయానికి చేరుకుంటున్న భక్తులు

ఘనంగా కాశీ అన్నపూర్ణ జాతర ఉత్సవాలు

చౌటకూరు, మార్చి 23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో శ్రీ కాశీ అన్నపూర్ణ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా బుధవారం ప్రారంభమైన జాతర ఉత్సవాలు గురువారం సైతం నిర్వహించారు. గురువారం రథాన్ని అందంగ ముస్తాబు చేసి గ్రామంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ రథాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు తమ ఇండ్ల కాడి నుంచి తలపై బోనాలు తీసుకుని ఆలయానికి చేరుకున్నారు. గ్రామంలోని ఆయా వీధుల గుండా బోనాల ఊరేగింపు నిర్వహించడంతో బోనాల ర్యాలీ ఆక్టుకుంది. మధ్యాహ్నం గోపాల కులువలు నిర్వహించి గ్రామ దైవతలైన నల్లపోచమ్మ తల్లికి గ్రామస్థులు ఊరేగింపుగా తీసుకువచ్చిన బోనాలను సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి గుండాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ పతూజారి పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు ప్రారంభం

సంగారెడ్డి టౌన్, మార్చి 23, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2ల ఆధ్వర్యంలో గురువారం ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలను ప్రారంభించారు. పట్టణంలోని అంగడిపేట, కలబ్‌గూర్ గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శిబిరాలను ప్రారంభించి సేవా కార్యక్రమాలు నిర్వాహణను షురు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 29వ తారీఖు వరకు ఆయా గ్రామాల్లో శిబిరాలను కొనసాగిస్తారన్నారు. ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించడం, శ్రమదానం, సామాజిక, ఆర్థిక, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలపై ర్యాలీలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు విద్యార్థులు ప్రణాళికలను రూపొందించుకున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ ఎన్ సిద్దులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

మనూర్, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలోని శెల్గిర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు. విగ్రాం రామగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అదచేశారు. ఈ సందర్భంగా విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదన్నారు. అందరు అక్షరాస్యులుగా మారితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్